www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 27 జులై 2025

5

తూర్పుగోదావరి

స్కూల్‌కు టేబుల్స్, కుర్చీల అందజేత

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

స్థానిక గాంధీపురం-2 సుంకర భాస్కర రావు నగర పాలక ఉన్నత పాఠశాలకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, ఉపాధ్యక్షులు ఇయ్యపు మురళీధర్, మద్దుల మురళీకృష్ణ శనివారం రూ.50 వేల విలువైన 10 టేబిల్స్, 10 కుర్చీలు అందజేశారు. ఛాంబర్ పూర్వాధ్యక్షుడు బూర్లగడ్డ సుబ్బారాయుడు, సహాయ కార్యదర్శులు యలమర్తి వెంకటేశ్వరరావు, కాలెపు వెంకట వీరభద్రరావు, దేవత సుధాకర్, సత్యవరపు గోపాలకృష్ణ, శిఖాకొల్లి సీతారామాంజనేయలు, హెచ్ఎం ఆర్.సన్యాసిరావు, స్కూలు స్టాఫ్ జి.శంకర్, కె.నూకరాజు, జి.శ్రీనివాస్, టిఎస్ఎస్.దేవి, సుంకర నాగేంద్ర కిషోర్ పాల్గొన్నారని డైరెక్టర్ లక్కోజు వీరభద్రరావు తెలిపారు.

హాస్టల్ వార్డెన్లపై బిల్లుల బండ

- హాస్టల్స్ నిర్వహణకు తప్పని పాట్లు
- అప్పులకు వడ్డీలు చెల్లించలేక అవస్థలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

హాస్టల్స్ వార్డెన్లకు బిల్లుల బండ కొండలా పేరుకుపోతోంది. రాష్ట్ర ప్రభుత్వం సక్షేమ హాస్టళ్లకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడమే ఈ దుస్థితికి కారణం. తాజా విద్యా సంవత్సరం ప్రారంభమై 2 నెలలు గడిచినా బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. 2021తో పోలిస్తే గడిచిన నాలుగేళ్లలో ధరలు గణనీయంగా పెరిగాయి. అప్పుడు నిర్ణయించిన ధరలకు అనుగుణంగా భోజనం ఇప్పటికీ అందించడం సాధ్యమా అని వార్డెన్లు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని హాస్టల్స్‌లో మెనూ అమలులోనూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. జిల్లాలో ఎస్‌టి సంక్షేమ హాస్టల్స్‌లలో 4 నెలలు, బిసి సంక్షేమ హాస్టల్స్‌లో 3 నెలల బకాయిలు ఉన్నాయి. వీటిపై అధికారులు సైతం స్పష్టమైన సమాధానం చెప్పడం లేదని వార్డెన్లు వాపోతున్నారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ కలిపి 58 హాస్టళ్లు ఉన్నాయి. ఈ హాస్టళ్లలో 1,7290 మంది విద్యార్థులు వసతి సౌకర్యం పొందుతూ విద్యనభ్యసిస్తున్నారు. 27 ఎస్‌సి హాస్టల్స్ ఉండగా వాటిలో 1,811 మంది విద్యార్థులు, 23 బిసి హాస్టల్స్ ఉండగా వాటిలో 1,448 మంది విద్యార్థులు, 08 ఎస్‌టి హాస్టల్స్ ఉండగా వాటిలో 1,428 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వం హాస్టల్స్‌లోని విద్యార్థులకు ప్రి మెట్రిక్ హాస్టల్ విద్యార్థికి నెలకు రూ.1,250, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు రూ.1600 మెస్ ఛార్జీల రూపంలో చెల్లిస్తున్నారు. ఒక వైపు సకాలంలో బిల్లులు విడుదల చేయకపోవడం మరో వైపు పెరిగిన నిత్యావసరాల ధరలతో ఈ

ఛార్జీలు చాలడం లేదని వసతి గృహాల సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజమహేంద్రవరంలోని ఒక ఎస్‌టి హాస్టల్‌లో 300 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రతి నెలా రూ.4,80,000 బిల్లులు విడుదల చేయాల్సి ఉంది. నాలుగు నెలలుగా నిధులు విడుదల చేయలేదు. అప్పు చేసి హాస్టల్‌లో విద్యార్థులకు భోజనం పెడుతున్నామని అక్కడి సిబ్బంది వాపోయారు. మరోవైపు సాంకేతిక సమస్యలూ గోరు చుట్టుపై రోకలి పోటులా మారుతున్నాయి. ఫింగర్ ప్రింట్స్ పడకపోవడం, మ్యాపింగ్, కోడ్ సమస్యలు వెంటాడుతున్నాయి. మరోవైపు పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు గోరుచుట్టుపై రోకలి పోటులా మారాయి. గతేడాది కేజీ కందిపప్పు ధర రూ.70 కాగా ప్రస్తుతం రూ.110కు చేరింది. 3 నెలల క్రితం రూ.160కి చేరిన విషయం విదితమే. తాజాగా ధర తగ్గడంతో కొంత ఊరట లభించింది. లీటరు రూ.80లు ఉండే పామాయిల్ రూ.110కి చేరింది, చింతపండు రూ.రూ.99 నుంచి 180కి, పెసరపప్పు రూ.80 నుంచి రూ.140కు చేరింది. గ్యాస్ సిలిండర్ ధర రూ.850 నుంచి రూ.930కి చేరింది. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలు పెంచాలని వార్డెన్లు కోరుతున్నారు. బిల్లులు ఎపుడు విడుదలవుతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. రాజమహేంద్రవరంలో ఒక బిసి హాస్టల్ వార్డెన్ మూడు నెలలుగా అప్పులు తెచ్చి మెనూ అమలు చేస్తున్నారు. ఒక నెల రూ.4, రెండు నెలలు రూ.5 వడ్డీకి రూ.4 లక్షల చొప్పున అప్పు చేసినట్టు వాపోయారు. ఈ నెల ముగిస్తే ఇంట్లో బంగారం, వస్తువులు అమ్మి విద్యార్థులకు భోజనం పెట్టాల్సి వస్తుందని వాపోయారు. మరోవైపు ప్రభుత్వం చెల్లించే ధరకు.. బయట మార్కెట్‌లో ఉన్న ధరకు భారీ వ్యత్యాసం ఉండడంతో ఏం చేయాలో వార్డెన్లకు పాలుపోవడం లేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఉన్నతాధికారులు ఎక్కడ బాధ్యులను చేస్తారోనని ఆందోళన చెందుతున్నారు. బిల్లుల చెల్లింపులపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతున్నారు.

సమస్యలపై ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

బదిలీ అయిన ఉపాధ్యాయులకు రెండు నెలలు కావస్తున్నా ఇంకా జీతాలు చెల్లించకపోవడంపై నిరసిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం రాజమండ్రి డిఇఒ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణ కుమారి మాట్లాడారు. కొత్త ప్రాంతాలకు బదిలీ అయిన పాత ఉపాధ్యాయుల జీతాలకు క్యాబినెట్ ఆమోదం కావాలని తాత్సారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పి ఫోర్ కార్యక్రమం అంటూ ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు అప్పగించడం సమంజసం కాదన్నారు. అనవసర యాప్‌లతో ఇప్పటికే బోధనా కార్యక్రమాలు సన్నగిల్లుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

సంఖ్య రోజురోజుకు తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు గంటల పాటు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు విజయ్ గౌరీ, యుఎస్ఆర్ ప్రసాద్, శ్రీమణి, రమేష్ దయానిధి, ఎం.శ్రీనివాస్, ప్రకాష్ రావు, రూపస్ రావు పాల్గొన్నారు.

ధ్వంసమైన ఇళ్లను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ వెంకట్రాజు

పేపర్ మిల్ కార్మికుల ఆందోళన సఫలం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

పేపర్ మిల్ కార్మికులు చేపట్టిన ఆందోళనలు విజయవంతం అయ్యాయి. గత నాలుగేళ్లుగా ఎపి పేపర్ మిల్లులో వేతన ఒప్పందం చేయాలని కోరుతూ 11 కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి ఆందోళన చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో విజయవాడలో ఉన్నతాధికారుల సమక్షంలో పేపర్ మిల్లు యాజమాన్య ప్రతినిధులు, కార్మిక సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో జరిగిన చర్చలలో యాజమాన్యం దిగొచ్చింది. పర్మినెంట్ కార్మికులకు నెలకు రూ.5800 చెల్లించేందుకు అంగీకరించిందని ఎపి పేపర్ మిల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు టి.అరుణ్ తెలిపారు. విడిఎ, ఎరియర్స్, కాంట్రాక్టు కార్మికుల జీతం పెంపుదల అంశాలపై బుధవారం సమావేశంలో ఫైనల్ చేయాలని అంగీకరించారని తెలిపారు. కార్మిక సంఘాలు చేసిన పోరాటాలకు మద్దతు తెలిపిన ప్రజా ప్రతినిధులకు అరుణ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్మికవర్గం ఐక్య పోరాటమే ఈ విజయానికి కారణం అన్నారు.

1 నుంచి అర్బన్ ఆటో మ్యుటేషన్ విధానం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సచివాలయ అడ్మిన్‌లకు ట్రైనింగ్ ప్రోగ్రాంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ నగరపాలక సంస్థ పరిధిలో ఇళ్లు, ప్లాట్లకు ఇకపై రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కాగానే యజమాని పేరుతో ఆస్తి బదలాయింపు (మ్యుటేషన్) ఆటోమేటిగ్గా జరగనుందని డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని పిజిఆర్ఎస్ హాల్లో వార్డు సచివాలయ అడ్మిన్‌లకు శనివారం ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆగష్టు 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్బన్ ఆటో మ్యుటేషన్ విధానం అమలులోకి రానుందని ఆయన వెల్లడించారు. దీని ద్వారా ఆస్తి లావాదేవీలలో వేగం, పారదర్శకత, సామర్థ్యం తీసుకురావడానికి వీలు కలుగుతుందని పేర్కొన్నారు. లావాదీవల విసయంలో సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. జిల్లా రిజిస్ట్రార్ ఆర్.సత్యనారాయణ, రెవెన్యూ ఆఫీసర్లు సిహెచ్.శ్రీనివాసరావు, రవికుమార్ పాల్గొన్నారు.

కుటుంబాలు నిరాశ్రయం బాధాకరం

ప్రజాశక్తి-గోపాలపురం

భారీ గాలి దుమ్ముకు అనేక ఇళ్లు దెబ్బ తినడంతో అందులో నివసిస్తున్న కుటుంబాల వారు నిరాశ్రయులవడం బాధాకరమని ఎంఎల్ఎ మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. ధ్వంసమైన ఇళ్లను ఆయన నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వ నుండి నష్టపరిహారం వచ్చేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. బాధితులను ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ బాధితులకు ఆదుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సుమారు రూ.20,000 వేల విలువైన నిత్యావసర వస్తువులను 25 బాధిత కుటుంబాలకు ఎంఎల్ఎ మద్దిపాటి వెంకట్రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లూరి రాంబాబు, కొర్లపాటి అన్నవరం, గన్నిన మురళి, పరిమి జగదీష్, పిన్నమనేని నాగేంద్ర, వడ్లమూడి రమేష్, కాట్రగడ్డ సురేష్ పాల్గొన్నారు.

కాటన్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న శేషారావు

ఆర్థర్ కాటన్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని నడుపల్లికోటలో సర్ ఆర్థర్ కాటన్ విగ్రహాని ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెల్టా ప్రాంతానికి ఆనకట్ట కట్టి సాగు, తాగునీరు అందించి బీడు భూములను సస్యశ్యామలం చేసిన రైతు బాంధవుడు సర్ ఆర్థర్ కాటన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్, వెంకటనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

పలువురికి శ్రీరామ్‌జీ పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని ఇటికాయల పల్లిలో ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన కండేపల్లి గోపాలకృష్ణ, కుటుంబ సభ్యులను శనివారం వైసిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీరామ్‌జీ పరామర్శించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు దాసరి చినబాబు, గుల్లా ఏడుకొండలు, రామకుర్తి రామచంద్రమూర్తి, అంబటి అబ్రహాం, బూలా అబ్బులు, తుమ్మల రాంబాబు, పి.వెంకన్న చౌదరి పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో తనిఖీలు చేస్తున్న జిల్లా వైద్యాధికారి డాక్టరు వెంకటేశ్వరరావు

పిహెచ్‌సిలో డిఎంహెచ్ఒ తనిఖీ

ప్రజాశక్తి - సీతానగరం

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. పిహెచ్‌సిలో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం పిహెచ్‌సి భవనాన్ని పరిశీలించి, స్లాబ్ లీకేజీ అవుతోందని, ఎలక్ట్రిక్ వైరింగ్ పాడైపోయిందని గుర్తించారు. ఈ సమస్యలను జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వైలెన్స్ అధికారి డాక్టర్ రాజీవ్, డాక్టర్ ఎవికె.చైతన్య, డాక్టర్ శైలజా రాణి, సిపి బి.రాజు పాల్గొన్నారు.

పార్కు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

భవానీ ఛారిటబుల్ ట్రస్ట్ నిధులు సుమారు రూ.9 లక్షలతో నిర్మించనున్న పార్కు పనులకు సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ శనివారం శంకుస్థాపన చేశారు. స్థానిక 43, 44 డివిజన్లకు సరిహద్దు ప్రాంతం మల్లికార్జున నగర్‌లో ఈ పార్కును ఏర్పాటు చేయనున్నారు. అనంతరం ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న నగర పాలక సంస్థకు చెందిన స్థలంలో స్థానిక ప్రజల కోసం ఈ పార్కు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలోని అన్ని పార్కులనూ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పార్కు నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవం అయిన తరువాత దానిని నగర పాలక సంస్థకు అప్పగిస్తామన్నారు. టిడిపి నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాస్, రెడ్డి మణేశ్వరరావు, కంటిపూడి శ్రీనివాస్, జవ్వాది మురళి, పాలవలస వీరభద్రం, బుడ్డిగ రవి, మళ్ల వెంకటరాజు, పంజరపు శంకర్, బ్రహ్మాజీ, సంపాని ప్రసాద్, నిమిష కవి, గుదే రఘు నరేష్, కెవి.శ్రీను, తుళ్లి పద్మ, శివారెడ్డి, చాపల చిన్నరాజు, అస్లాం, అడారి లక్ష్మీనారాయణ, దుద్దేటి నాగేంద్ర, మదినా సాహెబ్, వానపల్లి శ్రీను, ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ వెంట ఉన్నారు.

నేడు ఎయిడెడ్ టీచర్ పోస్టుల భర్తీకి పరీక్ష

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కొంతమూరులోని ఎస్తేరు ఎగ్జిన్ రెసిడెన్షియల్ ఎయిడెడ్ ఎలిమెంటరీ, హైస్కూల్లో ఉన్న ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ల పోస్టుల భర్తీకి ఆదివారం కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు డిఇఒ కంది వాసుదేవరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికోసం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఈ పరీక్షకు మొత్తం 1,249 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. కాకినాడలోని అచ్యుతాపురం వద్ద అయాన్ డిజిటల్ జోన్ పరీక్షా కేంద్రంలో ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు నిర్వహించే స్కూల్ అసిస్టెంట్ పరీక్షకు 486 మంది, అదే కేంద్రంలో మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.00 గంటల వరకు జరిగే ఎస్‌జిటి పరీక్షకు 500 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. రాజమహేంద్రవరం లూథరగిరిలోని పరీక్షా కేంద్రంలో జూలై 27 మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.00 గంటల వరకు జరుగనున్న ఎస్‌జిటి పరీక్షకు 263 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించిన మరిన్ని వివరాలకు 9848574622, 8309177952 నంబర్లలో సంప్రదించవచ్చునని డిఇఒ తెలిపారు.

కార్టూ'నిజం'

ప్రోత్సహకాలను పొందేందుకు కృషిచేస్తాను ఓ నెలరోజులు సెలవు ఇప్పించండి సార్...!



పిల్లలను కనే వారికి ప్రోత్సాహకాలు

వేలచింతలగూడెంను సందర్శించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి - గోపాలపురం

వేలచింతలగూడెంలో ఈదురు గాలులకు ధ్వంసమైన గృహాలను కొవ్వూరు ఆర్‌డిఒ రాణి సుస్మిత శనివారం పరిశీలించారు. విపత్తు పరిస్థితులతో ఒక ఇల్లు పూర్తిగా ధ్వంసమైందని, ఏడు గృహాలకు తీవ్ర నష్టం, 13 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నట్లు గుర్తించామన్నారు. దాదాపు 20కు పైగా చెట్లు, 3 విద్యుత్ స్తంభాలు కూలిపోయాయన్నారు. వీటివల్ల రాకపోకలు, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. వెంటనే సరఫరాను పునరుద్ధరిస్తారని తెలిపారు. ప్రజల తాత్కాలిక నివాస అవసరాల కోసం కమ్యూనిటీ హాల్, పాఠశాలను ఆశ్రయ కేంద్రాలుగా ఏర్పాటు చేశామని ఆర్‌డిఒ తెలిపారు. అవసరమైన భోజనం, రేషన్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు. హౌసింగ్ శాఖ సహాయ ఇంజనీర్ ద్వారా గృహాలకు జరిగిన నష్టం అంచనా వేస్తుండగా, పంచాయితీ శాఖ పారిశుధ్య పనులను చేపట్టినట్లు తెలిపారు. వైద్య విభాగం తరపున నలుగురు సభ్యులతో కూడిన వైద్య బందం అత్యవసర సేవలను అందించేందుకు గ్రామంలో సిద్ధంగా ఉంచామన్నారు. ఆమె వెంట తహశీల్దారు కె.అజయ్ బాబు, సర్పంచ్ గోళ్ల దండియ్య, పంచాయతీ కార్యదర్శి వై.అలేఖ్య, ఎఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు, ఆర్ఐ సునీత పాల్గొన్నారు.

ధ్వంసమైన ఇళ్లను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

యువత స్వశక్తితో ఎదగాలి

ప్రజాశక్తి-చాగల్లు

యువత స్వశక్తితో రాణించాలని వారు ఎదగడంతో పాటుగా మరి కొందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఆలోచన విధానంతో ముందుకు సాగాలని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వర అన్నారు. శనివారం చాగల్లు మెయిన్ రోడ్‌లో యూనియన్ బ్యాంక్ ఎదురుగా ఏర్పాటుచేసిన శ్రీ సత్యభామ ఫ్యామిలీ షాపింగ్ మాల్‌ను ఆయన ప్రారంభించారు. యువతకు ఆదర్శంగా నిలిచే విధంగా తీర్చిదిద్దడం అభినందనీయమని నిర్వాహకులను ఆయన అభినందించారు. షాపు యజమాని పెంజర్ల సాంబశివరావు, ఆయన కుమారుడు రాజేష్‌ను ఎఎంసి చైర్మన్ నాదల శ్రీరామ్ చౌదరి, టిడిపి నాయకులు ఆళ్ల హరిబాబు, కరుటూరు సతీష్ అభినందించారు

ఎస్ఐఆర్ ప్రక్రియను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-నిడదవోలు

ఓటర్ల జాబితా సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే ఉప సంహరించాలని శనివారం నిడదవోలులో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జువ్వల రాంబాబు మాట్లాడుతూ, గతంలో ఎస్ఆర్ఐ, ఇప్పుడు ఎస్ఐఆర్ పేరు మీద ప్రజాస్వామ్యంపై బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తుల దాడి చేస్తున్నాయని, సిఎఎ అమలు చేసే ప్రయత్నమని విమర్శించారు. ఓటు హక్కును పౌరసత్వంతో ముడి పెట్టడం సరికాదని, వెంటనే ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి.సుధాకర్, గండి శేఖర్, డి.కృష్ణ, బాజీ, ప్రవుల్ల కుమార్, బి.సత్తిబాబు, సత్యానందం పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సిఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తుదారులకు శనివారం ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు వేలివెన్నులోని తన స్వగృహంలో చెక్కులు పంపిణీ చేశారు. వివిధ అనారోగ్యాల కారణాలతో వివిధ హాస్పిటల్స్‌లో వైద్యం చేయించుకుని, హాస్పిటల్ బిల్లు నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న నిడదవోలు నియోజకవర్గంలోని నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాలకు సంబంధించి 16 చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు, శేషారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న బూరుగుపల్లి శేషారావు

అంతరిక్షంపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సాటిలైట్ సిటీ హైస్కూల్లో సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష, ముస్కాన్ సహకారంతో నిర్వహించిన భవిష్యత్తు శాస్త్రవేత్తల కోసం అంతరిక్ష విద్య శిబిరంలో ఎంఎలఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ శిబిరంలో సైన్స్ సిటీ స్పేస్ ఎడ్యుకేషన్ సిఇఒ కేశినేని వెంకటేశ్వరరావు, ముస్కాన్ సంస్థ నిర్వాహకులు ప్రదేశ్ దేవనాథ్ నేతృత్వంలో పాఠశాల విద్యార్థులకు టెలిస్కోప్, రోబోటిక్స్, వర్చువల్ రియాలిటీ, డ్రోన్ల వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై ప్రాథమిక అవగాహన కల్పించడమే కాక, ఈ సాంకేతికతలు ప్రస్తుత కాలంలో ఎలా ఉపయోగ పడుతున్నాయో వివరిస్తూ ప్రాక్టికల్ డెమోన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గోరంట్ల మాట్లాడుతూ స్పేస్ ఎడ్యుకేటర్లు విద్యార్థుల్లో విజ్ఞాన పరమైన ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఆసక్తిగా ఈ సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలుసుకుంటున్నారని, ఈ క్యాంపు వారి భవిష్యత్తు కెరీర్ నిర్మాణానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మొదటి విడతగా రాష్ట్రంలో 10 జిల్లాలలో ఈ క్యాంపు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మార్ని వాసుదేవ్, డిఇఒ వాసుదేవరావు, డిఎస్ఒ నెహ్రూ, హెచ్ఎం ప్రశాంతి, ఎస్-ఎస్ఎ పీడీ ఎస్.సుభాషిణి, నిచ్చెనకోళ్ల సత్తిబాబు, దారా అన్నవరం, ఎంఎస్ఆర్ శ్రీను, గెద్దాడ కృష్ణ, వై.దుర్గారావు, బైరెత్తి సరోజిని, పింకే కోటేశ్వరరావు, పాలపర్తి రత్నం తదితరులు పాల్గొన్నారు.

మొమెంటోలు అందజేస్తున్న ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి

కక్ష పూరితంగానే మిథున్ రెడ్డి అరెస్టు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

కేవలం కక్షపూరితంగానే ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేశారని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి భార్య లక్ష్మీ దివ్య, కుమారుడు జస్విన్ రెడ్డి శుక్రవారం ఉదయం సెంట్రల్ జైలులో మిథున్ రెడ్డితో ములాఖత్‌కు వచ్చారు. ఈ సందర్భంగా సెంట్రల్ జైలు వద్ద భరత్‌రామ్ మీడియాతో మాట్లాడారు. సౌకర్యాలు కల్పించాలని వేసిన పిటిషన్‌పై ఇచ్చిన ఆదేశాలపై ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయడాన్ని బట్టికక్ష పూరితంగా వ్యవహరిస్తున్నట్లు అర్థం అవుతోందని అన్నారు. రివ్యూ పిటిషన్ వేసి అక్కడున్న సౌకర్యాలను తీసేయాలని చూడడం దారుణమన్నారు. చివరకు మిథున్ రెడ్డి భార్యా పిల్లలు కలవడానికి వస్తే కూడా ఏదోరకంగా ఆపే ప్రయత్నం చేస్తూ వచ్చారని భరత్ పేర్కొన్నారు.

ఉద్యోగులను సత్కరిస్తున్న కూటమి నాయకులు

సచివాలయ సిబ్బందికి ఘన సత్కారం

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని కానూరు అగ్రహారం గ్రామ సచివాలయంలో బదిలీపై వెళుతున్న ఉద్యోగులను కూటమి నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. సైదు రాము (డిజిటల్ అసిస్టెంట్), భానావతు బద్రి (అగ్రికల్చర్ అసిస్టెంట్), కడియాల వెంకట కృష్ణ వరప్రసాద్ (విలేజ్ సర్వేయర్), లొల్ల సోమశేఖర్ (విలేజ్ మత్స్య సహాయకులు), మెరిపే సంజయ్ (విలేజ్ వెటర్నరీ అసిస్టెంట్), తొర్లపాటి రాజేశ్వరి (విలేజ్ ఎఎన్ఎం), పోతాబత్తుల సాయినాగ పరమేశ్వరి (విలేజ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్), వై.అరుణకుమారి (వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్)లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

న్యాయం జరిగేనా..?

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కాకినాడకు చెందిన దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక కదలిక వచ్చింది. ఎంఎల్ఎస్ అనంత సత్యఉదయ్‌భాస్కర్(అనంతబాబు) మాజీ డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంను హత్య చేసి మృతదేహాన్ని డోర డెలివరీ చేసిన విషయం విదితమే. ఈ కేసులో అనంతబాబు ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైంది. రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాలు ఆందోళనలకు దిగాయి. ఎట్టకేలకే దిగొచ్చిన అప్పటి వైసిపి సర్కారు ఎంఎల్ఎస్ అనంతబాబును అరెస్టు చేయించింది. పోలీసులపై ఒత్తిళ్లతో కేసులో కీలక సాక్ష్యాలను కనుమరుగు చేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అనంతబాబుకు వైసిపి సర్కారు అనుకూలంగా వ్యవహరిస్తుందనే విమర్శలు సైతం ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల రావడం, అనంతరం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం వంటి మార్పులు చోటు చేసుకున్నాయి. కేసును కూటమి ప్రభుత్వం తిరిగి విచారించేందుకు కోర్టును ఆశ్రయించింది. కేసు తదుపరి విచారణను అనుమతిస్తూ 90 రోజుల్లో అనుబంధ అభియోగపత్రం దాఖలు చేయాలని రాజమహేంద్రవరం ఎస్‌సి, ఎస్‌టి కోర్టు న్యాయమూర్తి ఆదేశాలించారు. దీంతో కేసులో కదలిక వచ్చింది. ఈ సారైనా బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని, నిందితుల్ని కఠినంగ శిక్షించాలని పలువురు కోరుకుంటున్నారు. ఇదిలా ఉండగా మిథున్ రెడ్డి రిమాండ్ నేపథ్యంలో రాజకీయాలకు మళ్లీ సెంట్రల్ జైలు కేంద్రమైంది. ములాఖత్‌లతో సెంట్రల్ జైలు వద్ద నాయకుల హడావుడి ఎక్కువైంది. మిథున్‌రెడ్డి అరెస్టుపై విమర్శలు, ప్రతివిమర్శలతో నాయకులు పోటాపోటీగా ప్రెస్‌మీట్‌లు నిర్వహిస్తున్నారు.

ఒక వైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మరోవైపు గోదావరి వరద తోడవటంతో పరివాహక ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కొన్ని రోజులుగా ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో పాటు జిల్లాలోనూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతి క్రమంగా పెరుగు తోంది. గడిచిన పది రోజుల్లో తగ్గుతూ.. పెరుగుతూ దోబూచు లాడుతోంది. తాజాగా ధవళేశ్వరం లోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్దకు 4.94 లక్షల నీరు చేరింది. ఎగువ నుంచి వస్తున్న వరదను అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లోని లంక గ్రామాల్లో నివసించే ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. ఖరీఫ్ సాగు ప్రారంభం లోనే అధికంగా వర్షాలు కురవడంతో నారు మడులు ముంపునకు గురవుతున్నాయి. కాల్వల ఆధునికీకరణ చేపట్టకపోవడంతో వర్షపు నీరు దిగువకు వెళ్లే పరిస్థితి లేదు. దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.

ముంపుతో రైతన్న దిగాలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా నారుమడులు ముంపునకు గురవటంతో రైతులలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఏడాది సకాలంలో సాగు ప్రారంభించిన విషయం విధితమే. గోదావరి వరదలతో పాటు, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాల్వలు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో ఎర్రకాలువ ఉధృతంగా ప్రవహించడంతో పరివాహ ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకు కరువైంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్ష ఎకరాలకు పైగా నాట్లు ముంపునకు గురయ్యాయి. గత ప్రభుత్వం కాల్వలు పూడిక తీయకపోవడంతో వ్యవసాయ భూముల్లో నీరు నిలిచిపోతోంది. పొలాల్లో నిలిచిన నీటిని దిగువకు తరలించేందుకు రైతులకు వ్యయ ప్రయాసలు తప్పడం లేదు. ప్రభుత్వం సకాలంలో స్పందించి పంట నష్టం అందిస్తే కాస్తంత ఊరట లభిస్తుందని రైతులు కోరుతున్నారు. నూతన ప్రభుత్వ మైనా కాల్వల పూడిక తీతతో పాటు ఆధునికీకరణ వైపు అడుగులు వేయాలని రైతన్నలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అస్తవ్యస్తంగా పారిశుధ్యం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పల్లెలతో పాటు పట్టణాలలోనూ పారిశుధ్య నిర్వహణ అస్తవస్తంగా మారింది. ప్రజారోగ్య విభాగలంలో కార్మికుల కొరత వెంటాడుతోంది. తాజాగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పల్లెలు, పట్టణాలు చిత్తడిగా మారుతున్నాయి. శివారు ప్రాంతాలు దోమలకు ఆవాస కేంద్రాలుగామారుతున్నాయి.ఈ నేపథ్యంలో విష జ్వరాలు విజృంభించే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

హామీల అమలుకు ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. శనివారం మండలంలోని జి.వేమవరంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి గత ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను ప్రజలకు వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలందరికీ ఉచిత బస్ హామీని అమలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సూరిబాబు, నాయకులు పాల్గొన్నారు.

నగరం సిహెచ్‌సిలో అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రజాశక్తి - పి.గన్నవరం

ఆస్పత్రి సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ సూచించారు. పి.గన్నవరం సిహెచ్‌సిలో దాతలు సుదా సూర్యప్రకాశరావు అనంతలక్ష్మి దంపతులు సమకూర్చిన రూ.2.5 లక్షల వ్యయంతో నిర్మించిన ఆధునిక భోజనశాల, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజి. అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ఆవిష్కరించారు. దాతలు సమకూర్చిన ఎయిర్ కండిషనర్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఎంఎల్ఎ అధికారికంగా అందజేశారు. రోగులకు మెరుగైన వాతావరణం కల్పించడంలో ఎయిర్ కండిషనర్ ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ఆసుపత్రికి అవసరమైన యంత్రాలు, వైద్య పరికరాలు కోసం ప్రతిపాదనలు పంపిస్తే వాటికి అవసరమైన నిధులను సిఎస్ఆర్ నిధుల ద్వారా మంజూరు చేయిస్తానని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి, పి.గన్నవరం సర్పంచ్ బొండాడ నాగమణి, ఎఎంసి చైర్‌పర్సన్ పెనుమాల లక్ష్మి, గణపతి వీరరాఘవులు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, వి.కుమార్,జనసేన వీర మహిళ శిరి,ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, హాస్పిటల్ వైద్య సిబ్బంది,.., పాల్గొన్నారు.

కొత్త పోలింగ్‌స్టేషన్ గుర్తింపు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురంలో 198 బూత్ నందు కొత్త పోలింగ్ స్టేషన్‌ను శనివారం తహశీల్దార్ జి.శ్రీనివాస్ గుర్తించారు. కోరాటి వారి వీధి స్కూల్ బిల్డింగును, కొత్త పోలింగ్ స్టేషన్‌గా గుర్తించినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ బిల్డింగ్ పరిస్థితి, వసతి సౌకర్యాలు, తదితర అంశాలపై సమీక్షిం చారు. ఆయన వెంట విఆర్ఒలు, సీని యర్ సహాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

28న గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ముమ్మిడివరం బాలికల గురుకుల పాఠశాల నందు ఐదవ, పదవ తరగతి, సీనియర్ ఇంటర్‌లో షెడ్యూల్ కులాల కేటగిరిలో మిగిలిన సీట్ల కొరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ పి.శకుంతల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు స్కూల్ తెలిపారు. ఇంటర్ సీనియర్ ఎంపిసి-4, బైపిసి-6, పదవ తరగతి-7, ఐదవ తరగతి ఐదు సీట్లు ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఆధార్ , సర్టిఫికెట్లతో ఈనెల 28న స్పాట్ అడ్మిషన్ల కొరకు ఉదయం 9 నుంచి సా యంత్రం 3 గంటల లోపు హాజరుకావాలన్నారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక శ్రీరామ్ నగర్లో ఒక మహిళ నిర్వహిస్తున్న వ్యభిచార గహంపై శనివారం పోలీసులు దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్లు సిఐ వైఅర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. శ్రీరామ్ నగర్‌లో జి. కాంతం అనే మహిళ వ్యభిచార గృహం నిర్వహి స్తున్నట్లు వచ్చిన సమాచారంతో వారెంట్‌తో తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో బాధితురాలు, ఇద్దరు విటులు, వ్యభిచారం నిర్వహించే కాంతంను పట్టుకో వడం జరిగిందన్నారు. బాధితురాలిని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సమక్షంలో వారి బంధువులకు అప్పగించినట్లు తెలిపారు. మిగిలిన ముగ్గురుపై కేసు నమోదు చేసి నట్లు తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ రఘునాథరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గోదావరిలో గల్లంతైన యువకుని మృతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం సుందరపల్లి గ్రామంలో గోదావరి ఏటుగట్టు వద్ద గల్లంతైన యువకుడు భీమక్రోసుపాలెం కలిదిండి చంద్రశేఖర్(27) మృతదేహం యానాం బీచ్ వద్ద లభ్యమైందని కె.గంగవరం ఎస్ఐ జానీ భాష తెలిపారు. యువకుని మృతదేహాన్ని యానం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేశామన్నారు.

సకాలంలో రైతులకు రుణాలు అందాలి

ప్రజాశక్తి - రావులపాలెం

నూతనంగా ఎన్నికైన సొసైటీ ఛైర్మన్లు, సభ్యులు సకాలంలో రైతులకు సబ్సిడీ ఎరువులు, వ్యవసాయ రుణాలు అందేలా చూడాలని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. ఊబ లంక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు, సభ్యులు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, మాజీ శాసన మండలి అధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ హాజరయ్యారు. అధ్యక్షు డు మల్లిడి సుబ్బిరెడ్డి, సభ్యులుగా జంపన రామకృష్ణంరాజు, గుత్తుల గోపాలకృష్ణ ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా భాధ్యతలు స్వీకరించిన వారిని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కెవి.సత్యనారాయణ రెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఊబలంకలో ఛైర్మన్, సభ్యులతో ఎంఎల్ఎ

నేడు అఖిలపక్ష సమావేశం

ప్రజాశక్తి - మండపేట

మండపేట లయన్స్ క్లబ్ హాల్లో ఆదివారం ఉదయం10 గంటలకు అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు జెఎసి కన్వీనర్ కామన ప్రభాకర్ రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండపేట నియోజకవర్గాన్ని తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం లో విలీనం చేసే డిమాండ్‌పై సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశానికి జెఎసిలో ఉన్న సభ్యులంతా విధిగా హాజరై భవిష్యత్ ప్రణాళికల పై చర్చించాలని కామన కోరారు.

జర్మనీ భాషపై ఉచిత శిక్షణకు చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

ఎస్‌సి, ఎస్‌టి నర్సింగ్ మహి ళలకు జర్మనీ భాష నందు ఉచిత శిక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని జిల్లా సాంఘిక సంక్షేమ సాధి కారత అధికా రిని పి.జ్యోతిలక్ష్మి దేవి శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. వివ రాలకు 9988853335, 8712655686, 8790118349, 8790117279 నందు సంప్రది ంచాలని ఆమె తెలిపారు.

మహారాజశ్రీ XIవ అదనపు జిల్లా జడ్జి తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా.
I.A.18/2025
A.S.169/2025

బిట్వీన్ :
చింతలపాటి లక్ష్మీనరశింహ వెంకట సుబ్రహ్మణ్య పెద్దిరాజు మరియు ఇతరులు
... పిటీషనర్స్/అప్పిలెంట్స్
And
పచ్చమట్ల కమలాదేవి మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్

పిటీషనర్స్ దాఖలు చేసిన పిటీషన్

పై నెంబరు గల I.A.లో 14వ ప్రతివాది అయిన దంతులూరి సునీత, భర్త నవీన్ కుమార్, శ్రీరామ నివాస్, విద్యాలయ వారి వీధి, కాకినాడ అనువారు పైకోర్టులో ది.7-8-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చగలరు. లేనియెడల మీ పరోక్షమున పై నెంబరు గల I.A పిటీషన్ తీర్మానం చేయబడును.

ఆవుల జగన్మోహన్‌రావు
అడ్వకేట్, ఏలూరు,
తాడేపల్లిగూడెం ఏలూరు జిల్లా.
తేది.26-7-25 సెల్: 9490110566

PUBLIC NOTICE

Notice is hereby given on behalf of **CHAGANTI SRI DURGA ILISHA**, daughter of Sri Chaganti Venkata Raju and Smt. Chaganti Naga Satya Manikyamba, born on 27 September 2009, and a student of St. Joseph's Convent School, Kakinada (School Code: AP024), that the Pass Certificate cum Statement of Marks issued by the Council for the Indian School Certificate Examinations, New Delhi (Certificate No. TY 40009432; Index No.1255186/004 010405; Unique ID 8538276), for the Indian Certificate of Secondary Education (Class-X) Examination, Year 2025, contains the following in advertent errors:

1. Mother's Name: Recorded as **Changanti Manikyamba** (omitting Naga Satya)
2. Father's Name: Recorded as **Changanti Venkata Raju** (with an extra"n" prefixed to the surname)

The correct particulars as per the Candidate's Birth Certificate, are:

- Mother's Name: **Chaganti Naga Satya Manikyamba**
- Father's Name: **Chaganti Venkata Raju**

All concerned authorities-CISCE, New Delhi, and St. Joseph's Convent School, Kakinada (AP024) are here by requested to correct the above entries in the Candidate's Pass Certificate cum Statement of Marks and any other related academic records.

Furthermore, Sri Chaganti Venkata Raju and Smt. Chaganti Naga Satya Manikyamba unconditionally indemnify and hold harmless CISCE, New Delhi, and St. Joseph's Convent School, Kakinada (AP024), along with their officers, agents, and representatives, from and against any claim, demand, liability, loss, damage, cost, or expense (including reasonable legal fees) arising from any third-party challenge or dispute in respect of these corrections.

Any person having any objection to the proposed corrections must submit such objection in writing to the undersigned within seven (7) days from the date of publication of this Notice. In the absence of any objections received within the stipulated period, the corrections will be carried out, and no objections shall be entertained thereafter.

B.V.S.R.K.V.HANUMANTHA RAO
CH.S.PARVATEESWARA RAO, Advocates
D.No.53-4-3, Athotavari Street
Kakinada Jagannaickpur, Kakinada - 533 002
Dt.26-07-2025 Cell: 9440148233, 9959685867

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
E.P.No.9/2025 in O.S. No.84/2010

Between:
Kovvuri Ramachandra Reddi ...DHr
and
Polisetti Vasubabu (died)
and others ...JDRs
To:

JDr2: Polisetti Venkata Padmavathi, W/o. Vasubabu, Housewife, R/o. D.No. 16-33-17, 1st Street, Sambamurthy Nagar, Kakinada.

JDr3: Polisetti Venkata Satish, S/o. Vasubabu, Business, R/o. D.No.16-33-17, 1st Street, Sambamurthy Nagar, Kakinada.

పై నెంబరు అమలుగ్రంథములో 2వ మరియు 3వ JDRs అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హజరు నిమిత్తం ది. **11-08-2025** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అమలుగ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
V.N.V.V.శ్రీరామమూర్తి
అడ్వకేట్, కాకినాడ, సెల్: 98488 20708

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM I.A.476/2018 in O.S.253/2018

Between:
Sri Nammi Srinivasa Rao
...Petitioner/Plaintiff
And:
Sri Peela Ramu Naidu & 5 others
...Respondents/Defendants
NOTICE

To,
R-6: Smt. Badireddi Bhargavi,
D/o. Late G. Rama Krishna,
R/at D.No.4-111/3B,
Srinivasa Nagar,
Near Water Tank,
Vakalapudi Panchayat,
Kakinada-533009, Kakinada Dist.

Please take notice that the above named petitioner/plaintiff filed the above I.A. against you and others for grant ad interim Injunction and for other reliefs and in the above I.A. though the notices were sent many a time to you through Court, but you intentionally avoided to receive the same and the Hon'ble Court was pleased to issue summons through this publication. Therefore, please take notice that the above matter stands posted to **12-08-2025** for your appearance either in person or through your counsel on that day at about **10:30 A.M.** in the above stated Hon'ble Court, failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
CH. SUSEELA DEVI
Advocate, Visakhapatnam.
Cell: 96030 52257.

MUNICIPAL CORPORATION, RAJAMAHENDRAVARAM
ENGINEERING SECTION
REQUEST FOR PROPOSAL **Dated: 23-07-2025**

Request for Proposal are invited for the following work from the eligible contractors only.

Sl.No.	RFP / NIT No.	Name of the work
1	33/MCR/RFP/ 2025-26	Design Development and Beautification of Various Parks & Open Spaces in Rajamahendravaram City(Package-2) 4th Call

RFP can be downloaded from e-procurement web site www.apeprocurement.gov.in in Service Sector from **Dt. 23-07-2025 at 10.00 P.M** on wards. Last date of time of receipt of RFP on or before **Dt. 07-08-2025 upto 2.30 PM.**

Sd/- **P.PRASANTHI,** *IAS,*
Commissioner (FAC)
Municipal Corporation, Rajamahendravaram

బహిరంగ ప్రకటన

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట పట్టణం, పెన్షన్ లైన్, డోర్ నెం. 1-2-1 కు చెందిన అనసూరి శ్రీనివాసరావు గారి కుమారుడు అనసూరి రవితేజ చెందిన కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట మున్సిపాల్టీ తాలూకు డోర్ నెం. 1-2-1 సమీపంలో సర్వే నెం. 554లో గల చు॥గు॥లు 62 ఖాళీ స్థలం నా పేరు మీద రిజిష్టరు కాబడిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. 3657/1997, ది. 24-7-2025వ తేదీన సామర్లకోట నుండి పెద్దాపురం ద్విచక్ర వాహనంపై వెడుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల క్రింది చిరునామాకు అందచేయమని కోరుతున్నాను.

అనసూరి రవితేజ
S/o. శ్రీనివాసరావు, డోర్ నెం.1-2-1
పెన్షన్ లైన్, సామర్లకోట, సామర్లకోట మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9398188179

బహిరంగ ప్రకటన

కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, పిఠాపురం పట్టణం, పల్లపువీధి, డోర్ నెం. 7-1-63 కు చెందిన జ్యోతుల దుర్గారావు గారి కుమారుడు జ్యోతుల శివకుమార్‌కు చెందిన కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం పిఠాపురం మున్సిపాల్టీ తాలూకు డోర్ నెం. 7-1-63 సమీపంలో గల చు॥గు॥లు 69లు బంగాళా పెంకుటిల్లు నా పేరు మీద రిజిష్టరు కాబడిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. 1842/1977, ది. 24-7-2025వ తేదీన పిఠాపురం నుండి కాకినాడ ద్విచక్ర వాహనంపై వెడుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల క్రింది చిరునామాకు అందచేయమని కోరుతున్నాను.

జ్యోతుల శివకుమార్
S/o. దుర్గారావు, డోర్ నెం. 7-1-63
పిఠాపురం, పిఠాపురం మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9705564646

10వ తరగతి మార్కులిస్టు పడిపోయినది

తూర్పుగోదావరి జిల్లా, నిడదవోలు మండలం, కొరుపల్లి గ్రామానికి చెందిన కాయల జ్యోత్స్న, తండ్రి: శ్రీను అను నేను నా యొక్క **పదవ తరగతి మార్కుల లిస్టు నెంబరు 2110105474** కలదు. నేను మా గ్రామం నుండి జిరాక్స్ తీసుకొనుటకు నిడదవోలు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈ అడ్రసుకు, ఫోన్ నెంబరుకు తెలియచేయగలరు.

కాయల జ్యోత్స్న
తండ్రి: శ్రీను, డో.నెం. 2-57/1
కొరుపల్లి గ్రామం, నిడదవోలు మండలం
తూ॥గో॥జిల్లా, సెల్: 8121626932

మహారాజశ్రీ XIవ అదనపు జిల్లా జడ్జి తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా.
I.A.17/2025
A.S.169/2024

బిట్వీన్ :
చింతలపాటి లక్ష్మీనరశింహ వెంకట సుబ్రహ్మణ్య పెద్దిరాజు మరియు ఇతరులు
...పిటీషనర్స్/అప్పిలెంట్స్
And
పచ్చమట్ల కమలాదేవి మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్

పిటీషనర్స్ దాఖలు చేసిన పిటీషన్

పై నెంబరు గల I.A.లో 14వ ప్రతివాది అయిన దంతులూరి సునీత, భర్త నవీన్ కుమార్, శ్రీరామ నివాస్, విద్యాలయ వారి వీధి, కాకినాడ అనువారు పైకోర్టులో ది.7-8-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చగలరు. లేనియెడల మీ పరోక్షమున పై నెంబరు గల I.A పిటీషన్ తీర్మానం చేయబడును.

ఆవుల జగన్మోహన్‌రావు
అడ్వకేట్, ఏలూరు,
తాడేపల్లిగూడెం ఏలూరు జిల్లా.
తేది.26-7-25 సెల్: 9490110566

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.44/2016
O.S.No.129/2015

Between:-
తోట భారత స్వరాజ్యలక్ష్మి ...DHR
And
పెద్దిరెడ్డి సరోజిని W/o. కృష్ణకుమార్,60 సం॥లు, D.No.1-63,మురముళ్ల, ఐ.పోలవరం మండలం. ...JDR

పై నెంబరు E.P.లో పై DHR,JDR పైన దావా చేసి డిక్రి పొంది యీ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలంనకు తీసుకొనివచ్చుచున్నారు. సదరు వేలం **తేది.11-08-2025కి** వాయిదా అయి ఉన్నది. వేలం **ఉదయం 10.30** గంటలనుండి పై కోర్టు వారి ఎదుట జరుగును. పాట పాడుకోదలచిన వారు పాటలో పాల్గొని పాటపాడుకోవచ్చును. మిగతా వివరములు కొరకు శ్రీ కోర్టు వారి నజరత్ ఆఫీసు నందు వివరములు అడిగి తెలుసుకోవలెను.

SCHEDULE

East Godavari District, I. Polavaram SRO, Muramalla Grampanchayat,Muramalla village, Zeroiti Dry, R.S.No.63-3- 289 sq. yards of site with RCC building therein bearing D.No.1-66 bounded by
East :- Site of Kunchanapalli Ankalu and others - 83'
South:- Site of Kunchanapalli Krishna - 32'
West :- Site of Kunchapalli Venkanna and Ramakrishna - 70'
North:- 9 feet wide road and building of Peddireddi Nageswararao - 36'
An extent of 289 sq. yards of with RCC building therein with doors, doorways, windows, roof, electrical fittings and all other affixtures thereof with all easement rights etc., therein.
(Schedule amended as per Orders in E.A.No.285/2015 dt.15-11-2024)

వేలం తేది: 11-08-2025
DHR Value :- 3,00,000/-
Amina Value:- 10,50,000/-

చింతపల్లి అజయ్ కుమార్
అమలాపురం అడ్వకేట్, విద్యుత్‌నగర్
ది.26-07-2025 అమలాపురం,సెల్.9849864699

మహారాజశ్రీ XIవ అదనపు జిల్లా జడ్జి తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా.
I.A.16/2025
A.S.169/2024

బిట్వీన్ :
చింతలపాటి లక్ష్మీనరశింహ వెంకట సుబ్రహ్మణ్య పెద్దిరాజు మరియు ఇతరులు
... అప్పిలెంట్స్
And
పచ్చమట్ల కమలాదేవి మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్

అప్పిలెంట్స్ దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల కేసులో 14వ ప్రతివాది అయిన దంతులూరి సునీత, భర్త నవీన్ కుమార్, శ్రీరామ నివాస్, విద్యాలయ వారి వీధి, కాకినాడ అనువారు పైకోర్టులో ది.7-8-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చగలరు. లేనియెడల మీ పరోక్షమున పై నెంబరు గల పిటీషన్ తీర్మానం చేయబడును.

ఆవుల జగన్మోహన్‌రావు
అడ్వకేట్, ఏలూరు,
తాడేపల్లిగూడెం ఏలూరు జిల్లా.
తేది.26-7-25 సెల్: 9490110566

IN THE VI ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM O.S.253/2018

Between:
Sri Nammi Srinivasa Rao
...Plaintiff
And:
Sri Peela Ramu Naidu & 5 others
...Defendants
SUMMONS

To,
D-6: Smt. Badireddi Bhargavi,
D/o. Late G. Rama Krishna,
R/at D.No.4-111/3B,
Srinivasa Nagar,
Near Water Tank,
Vakalapudi Panchayat,
Kakinada-533009, Kakinada Dist.

Please take notice that the above named plaintiff filed the above suit against you and others for recovery of suit amount and for other reliefs and in the above suit though the summons were sent many a time to you through Court but you intentionally avoided to receive the same and the Hon'ble Court was pleased to issue summons through this publication. Therefore, please take notice that the above matter stands posted to **12-08-2025** for your appearance either in person or through your counsel on that day at about **10:30 A.M.** in the above stated Hon'ble Court, failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
CH. SUSEELA DEVI
Advocate, Visakhapatnam.
Cell: 96030 52257.

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE KAKINADA
E.P. No.658 / 2024 IN ARC NO. 347 of 2024

Between:
M/s Shiram Finance Ltd.,
Kakinada Branch,
(Formerly Know as M/s Shiram City Union Finance Ltd)
Rep. by its Chief Business Manager & Power of Attoorney Holder
O.Krishna Kumar, ... DHR/Claimant
And
Nalam Ramu .....JDRS/Respondents

JDR: Nalam Ramu,S/o Nageswara Rao, Age: 39 Years, Marketing Executive in Airtel Office,D.No.41-2-20/1, Pydivari Street, Budampeta, Kakinada, East Godavari District-533 001.

పై నెంబరు అమలు గ్రంధములో 1వ JDR అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయు చున్నారు. కావునా శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **31-07-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావునా మీరు ఆరోజు **ఉదయం 10.30** ని॥లకు మీరు పై కోర్టు వారి ఎద